క్లుప్తంగా

దోసపాడు వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు ఏసుపాదం మృతి

దెందులూరు: దోసపాడు వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు చమళ్ళమూడి ఏసుపాదం (78) శుక్రవారం ఏలూరు వైద్యశాలలో మృతి చెందారు. ఆయనకు భార్య, పిల్లలున్నారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకుని ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి దోసపాడు ఏసుపాదం నివాసానికి చేరుకున్నారు. ఏసుపాదం నిబద్ధత గల నాయకుడని, ఆయన ఆకస్మిక మరణాన్ని తాను జీర్ణించుకోలేకపోతున్నానని ఎమ్మెల్యే అన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భౌతికకాయం వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించారు. పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, మండల నాయకులు నిట్టా గంగరాజు, దోసపాడు ఎంపీటీసీ పెద్దిశెట్టి రోహిణి, గ్రామ పార్టీ నాయకులు ఎస్. సుధాకర్, మహేంద్ర, మారయ్య, కొవ్వలి సర్పంచ్ ఇంటేటి మధులతా గంగాధర్, ఎంపీటీసీ గొరిపర్తి వరలక్ష్మి రంగారావు, మండల వైస్ ఎంపీపీ గొల్ల నాగరాజు, కొవ్వలి గ్రామ పార్టీ అధ్యక్షులు కాటి సుధాకర్, జిల్లా కార్యదర్శి గొల్ల వీరాస్వామి, భౌతికకాయం వద్ద నివాళులర్పించారు.

కొండలరావుపాలెంలో వైద్య శిబిరం



కొండలరావుపాలెంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

పెదవేగి : ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం ఎంతో ప్రాముఖ్యమని విజయరాయి సొసైటీ అధ్యక్షులు పాలడుగు సత్యనారాయణ(పెదబాబు) అన్నారు. శుక్రవారం పెదవేగి మండలం కొండలరావుపాలెంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించి రోగులకు వైద్య పరీక్షలు చేసి, మందులు ఉచితంగా అందించారు. విజయరాయి సొసైటీ ప్రెసిడెంట్ పాలడుగు సత్యనారాయణ, గ్రామ సచివాలయం సిబ్బంది సురేష్, ఫణీంద్ర, మాండలీజ్ కంపెనీ దేముడు, ఆఫ్రో సంస్థ డి. యం సురేష్ , పి. సి నాగరాజు, గ్రామ కోకో రైతులు, కమ్యూనిటీ లీడర్స్ పాల్గొన్నారు.

ఆస్తుల కన్నా ఆరోగ్యం మిన్న

గణపవరం: ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆస్తులు సంపాదించడం కన్నా ఆరోగ్యం సంపాదించడం గొప్పవరమని జిల్లా పీఎంపీ అసోసియేషన్ అధ్యక్షుడు ఏఆర్‌కే పరమేశ్వర్లు అన్నారు. శుక్రవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాశిపాడులో పంచాయతీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది ఆరోగ్య అవగాహన ప్రదర్శన నిర్వహించారు. సర్పంచ్ కోట నాగేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ వంగపండు దుర్గారావు, సిద్దాని కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్న భూసర్వే పూర్తి చేయాలి

గణపవరం: గణపవరం తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన పీఎస్‌వీఎస్ఎస్ లక్ష్మి శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకంగా పాలన సాగించాలని, ప్రభుత్వం చేపట్టిన జగనన్న భూసర్వే కార్యక్రమాన్ని వివాదరహితంగా పూర్తి చేయాలని సూచించారు. మండల పార్టీ కన్వీనర్ దండురాము, మండల వీఆర్వోల సంఘం అధ్యక్షుడు కేశవమూర్తి తదితరులు ఉన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

గణపవరం: పరిశుభ్రతతోనే ఆరోగ్యం చేకూరుతుందని, ప్రస్తుతం వైరల్ జ్వరాలు ఎక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా అంటు వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. శుక్రవారం ఫ్రైడే డ్రైడే సందర్భంగా వైద్య సిబ్బంది ప్రజలకు అంటువ్యాధులపై అవగాహన కల్పించారు. గణపవరం, పిప్పర పీహెచ్‌సీల పరిధిలోని గణపవరం, సరిపల్లె, పిప్పర పీహెచ్‌సీ పరిధిలోని కాశిపాడు, చిలకంపాడు గ్రామాల్లో వ్యాధుల వ్యాప్తి, లక్షణాలు, దోమల వ్యాప్తి, నివారణ, ఫ్రైడే డ్రైడేగా పాటించాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. ఇంటింటికీ వెళ్లి జ్వరాలపై సర్వే నిర్వహించారు. సీహెచ్‌వో జాలాది విల్సన్, ఆరోగ్య సహాయకులు నామాలరాజు, యోహాస్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు చక్రాయిగూడెంలో 'గడపగడపకు'

పెదవేగి : మండలంలోని చక్రాయిగూడెంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించనున్నట్టు పెదవేగి మండల సచివాలయ కన్వీనర్ కేశన సతీష్ చెప్పారు. చక్రాయిగూడెం సచివాలయ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి పాల్గొంటారని సతీష్ తెలిపారు. పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు, పాల్గొనాలని ఆయన కోరారు.

ఓటు అడిగే నైతిక హక్కు వైఎస్సార్ కాంగ్రెస్‌కే ఉంది

గణపవరం: ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి మేలు జరిగిందని, అందువల్ల వచ్చే ఎన్నికలలో ప్రజలను ఓటు అడిగే దమ్ము, నైతిక హక్కు వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి ఉందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగనన్నే మాభవిష్యత్తు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సభలో ఆయన నియోజకవర్గంలోని నాలుగు మండలాల సచివాలయ కార్యదర్శులు, గృహసారథులు, పార్టీ ముఖ్యనేతలు, ప్రజాప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు రాష్ట్ర ప్రజలంతా మా నమ్మకం నువ్వే జగన్ అంటున్నారని, అంతగా ప్రజా విశ్వాసం పొందిన ప్రభుత్వానికి ప్రజలంతా అండగా ఉన్నారని అన్నారు. ఈరోజు ఏప్రిల్ 7 నుంచి 20వ తేదీ వరకూ ఈ కార్యక్రమాన్ని నిరంతరాయంగా నిర్వహించాలని వారికి సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లి వారికి వివరించాలన్నారు. ప్రజలపై నమ్మకంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ 175 సీట్లలో గెలుస్తామని ధీమాగా చెబుతున్నారన్నారు. మీరంతా మీ పరిధిలో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల మద్దతు కూడగట్టాలన్నారు. ప్రభుత్వం నుంచి అందిన పథకాలపై వారి అభిప్రాయాలను తీసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటి వద్ద స్టిక్కర్ అంటించి, ప్రజామద్దతు పుస్తకం అందజేయాలని సూచించారు. ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని వివరించాలని అన్నారు. నియోజకవర్గ పరిశీలకుడు వేండ్ర వెంకటస్వామి మాట్లాడుతూ ప్రజామద్దతు పుస్తకంలో ఐదు ప్రశ్నలకు వారి నుంచి సమాధానాలు రాబట్టాలని సూచించారు. జిల్లా వ్యవసాయ సలహాసంఘం చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు, నాలుగు మండలాల పార్టీ కన్వీనర్‌లు దండు రాము, సంకుసత్యకుమార్, మరడ మంగారావు, రావిపాటి సత్తిబాబు, మండల సచివాలయ కన్వీనర్‌లు మద్దాల రామకృష్ణ, మద్దుల రాజా, పెనుగొండ బాలకృష్ణ, నౌడు అచ్చారావు, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, మండల ఉపాధ్యక్షుడు సమయం వీరరాఘవులు, పుప్పాల గోపి, పోలిశెట్టి రమేష్, మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు పుప్పాల మెహర్‌కుమార్, గృహసారథులు, పార్టీ ముఖ్యనాయకులు, ఎంపిపిలు, జెడ్పీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



జగనన్నే మా భవిష్యత్తు ప్రారంభ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాసుబాబు



పెదపాడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

175 సీట్లు గెలిచి తీరుతాం

పెదపాడు: ప్రజలంతా మా వైపే ఉన్నారని 175 సీట్లు గెలిచి తీరుతామని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి తెలిపారు. దెందులూరు నియోజకవర్గంలో శాశ్వతంగా వైఎస్సార్ సీపీకి విజయం వరిస్తుందని అన్నారు. పెదపాడులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ నాయకుల మాటలను ప్రజలు పట్టించుకోవడం లేదన్నారు. గతంలో చంద్రబాబు వేలాది వాగ్దానాలు చేసి పదుల సంఖ్యలో కూడా నెరవేర్చలేదన్నారు. పేదలందరికీ కుల మతాలకు అతీతంగా పథకాలు అందిస్తున్నామన్నారు. మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీల్లో 98శాతం అమలు చేసామని చెప్పారు. ప్రజలంతా వైఎస్సార్ సీపీకి మద్దతు పలుకుతున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గంలో జగనన్నే మా భవిష్యత్తు– మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ద్వారా ప్రజల ముందుకు వెళ్తున్నామన్నారు. పెదపాడు మండలంలోనే పేదవారికి 4వేల మందికి ఇళ్ల స్థలాలు అందిస్తున్నామని చెప్పారు. జగనన్న ముఖ్యమంత్రిగా ఉంటేనే మంచి జరుగుతుందని ప్రజలు నమ్ముతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెదపాడు మండల కన్వీనర్ అప్పన ప్రసాద్, నర్సాపురం నియోజకవర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు, రైస్ మిల్లర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు ఆళ్ల సతీష్‌చౌదరి, పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్ గ్రామ సచివాలయాల కన్వీనర్ అక్కినేని గోపి, ఎంపీపీ బత్తుల రత్నకుమారి ఏసురాజు, జెడ్పీటీసీ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు, మండల ఉపాధ్యక్షురాలు రెడ్డి స్వర్ణకుమారి సర్పంచ్ కొత్తూరు జీవనకుమారి ఎంపీటీసీ కర్రె మరియమ్మ వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దంత సమస్యలపై అవగాహన అవసరం



పెదవేగి పీహెచ్‌సీలో దంత సమస్యలపై ఏఎన్ఎం, ఆశావర్కర్లకు అవగాహన కల్పిస్తున్న హెచ్ఓడీ పావన సంధ్య

పెదవేగి : దంత సమస్యలపై ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు అవగాహన కలిగి ఉండాలని ప్రజా దంత వైద్య విభాగం హెచ్ఓడీ డాక్టర్ పావన సంధ్య, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పూర్ణిమ అన్నారు. పెదవేగి మండలం దుగ్గిరాల సెయింట్ జోసెఫ్ దంత వైద్య కళాశాల్లో ప్రజా దంత ఆరోగ్య వైద్య విభాగం ఆధ్వర్యంలో పెదవేగి పీహెచ్‌సీలో శుక్రవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ఏఎన్ఎంలకు, ఆశావర్కర్లకు నోటి పరిశుభ్రత ఆవశ్యకత, దంత సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమం నిర్వహించేందుకు సెయింట్ జోసెఫ్ దంత కళాశాల యాజమాన్యం, సెక్రటరీ, కరస్పాండెంట్ ఫాదర్ జి మోజెస్, అడ్మినిస్టేటర్ ఫాదర్ ఫెలిక్స్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ స్లీవరాజు సహకరించారని అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు టి ప్రశాంత్, స్టాఫ్, ప్రజాదంత వైద్య విభాగ హౌస్ సర్జన్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

అచ్చమ్మపేరంటాలమ్మ ఆలయంలో బోరు నిర్మాణం



గాలాయగూడెంలో బోరు నిర్మాణ పనులు ప్రారంభించిన కమిటీ సభ్యులు

దెందులూరు: గాలాయగూడెంలోని అచ్చమ్మపేరంటాలమ్మ ఆలయానికి, భక్తుల సౌకర్యార్థం అడిగిన వెంటనే ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి బోరు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయడంపై కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం అమ్మవారి ఆలయ ఆవరణలో బోరు నిర్మాణ పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

గుండుగొలనులో అన్న సమారాధన

భీమడోలు: గుండుగొలను సీతారామస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు శుక్రవారం ఘనంగా ముగిసాయి. ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 4వేల మంది భక్తులు అన్న సమారాధనలో పాల్గొన్నారు. నిర్వాహకులు శివలంక పాపారావు, ఆల్తి శివ, కాబోతుల సోమేశ్వరరావు, కర్రి దిలీప్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో పారదర్శకంగా సంక్షేమ పాలన

- జగనన్నే మా భవిష్యత్తు– మా నమ్మకం నువ్వే జగన్ ప్రారంభం
- రూ.1000 కోట్లతో నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి పనులు
- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

ఉంగుటూరు: జగనన్నే మా భవిష్యత్తు – మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం చేబ్రోలులో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి వాసుబాబు శుక్రవారం మధ్యాహ్నం ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పారదర్శకంగా సంక్షేమ పాలన అందించడంతో ప్రజల గుండెల్లో కొలువయ్యారని అన్నారు. గృహ యజమానులతో మాట్లాడి వారి సమ్మతితో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్ తలుపునకు అంతికిస్తారని తెలిపారు. విద్య, వైద్య విధానాల్లో మార్పులు, వ్యవసాయంలో తీసుకువచ్చిన మార్పులు, ఆర్‌బీకేలు, ఆరోగ్యశ్రీ తదితర పథకాల విస్తరణ, ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణాలు తదితర పథకాలు వివరిస్తామని తెలిపారు. ప్రతి ఇంటికి 15 నిమిషాలు కేటాయిస్తూ సచివాలయ కన్వీనర్ల సారథ్యంలో గృహసారథులు, వలంటీర్లు ప్రతి ఇంటి వారిని కలుస్తారని వాసుబాబు తెలిపారు. నియోజకవర్గంలో రూ.1000 కోట్ల వ్యయంతో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ మరడ మంగరావు, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, వైసీపీ పంచాయతీ రాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, వీవర్స్ జిల్లా అధ్యక్షుడు దొంతంశెట్టి సత్యనారాయణ, సచివాలయాల మండల అధ్యక్షుడు పెనుగొండ బాలకృష్ణ, చేబ్రోలు నాయకులు కరణం బుజ్జి, యెలిశెట్టి పాపారావు బాబ్జి, ఆకుల రాజ, మనసాల ఎంపీటీసీలు మనసాల నాగమణి , కోటేశ్వరి, తహసీల్దారు వెంకటరమణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాచుగుంట, ఎ.గోకవరానికి చెందిన 40 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను వాసుబాబు పంపిణీ చేశారు.



చేబ్రోలులో జగనన్న మా భవిష్యత్తును ప్రారంభించిన ఎమ్మెల్యే వాసుబాబు



పెదనింద్రకొలనులో కరపత్రాలు అందజేస్తున్న జెడ్పీటీసీ కోడే కాశి

గ్రామాల్లో సందడిగా జేఎంబీ కార్యక్రమం

నిడమర్రు: ప్రతి ఇంటా ఘన స్వాగతం, ఆత్మీయ ఆదరణ, ఆప్యాయతతో కూడిన పలకరింపులతో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం శుక్రవారం నుంచి నిడమర్రు మండలంలో వేడుకగా ప్రారంభమైంది. మండలంలోని 14 గ్రామ సచివాలయాల పరిధిలో జేఎంబీని ఆయా సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల ఆధ్వర్యంలో నిర్వహించారు. వైసీపీ మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, మండల సచివాలయ కన్వీనర్ నౌడు అచ్యుతరామారావు ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న జేఎంబీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గృహసారథులు, గ్రామ వలంటీర్లుతో కలసి గడపగడపకు వెళ్లి సంక్షేమం, ప్రభుత్వ పనితీరు, పాలనపై స్థానిక గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పెదనింద్రకొలనులో నిర్వహించిన జేఎంబీలో జెడ్పీటీసీ కోడే కాశి స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొని లబ్ధిదారుల అభిప్రాయాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు కోడూరి రాంబాబు, సర్పంచ్ ముగ్గళ్ల యాకోబు, వైఎస్ ఎంపీపీ బండి రమణ విస్సాకు, ఎంపీటీసీ చినిమల్లి నరిసింహమూర్తి, కన్వీనర్లు వేగేశ్న వెంకట సుబ్బరాజు, ఆవాల కృష్ణకుమారి, కాచ్చాల శ్రీను, కోటి పావని గోవింద్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు విప్పర్తి మధు, ఆర్‌బీకే చైర్మన్ దాసరి సురేష్, బద్దిరెడ్డి సుబ్రహ్మణ్యం, దాసరి హనుమంతు, గాంటా శివ, మందలపర్రులో పార్టీ అధ్యక్షులు బట్టరాజు బాసు, ఇందుకూరి సూర్యనారాయణ రాజు, రుద్రరాజు పార్థసారథిరాజు, మురుమళ్ల గోపాలకృష్ణ తదితరులున్నారు.

'మా నమ్మకం నువ్వే జగన్'కు విశేష స్పందన

ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

పెదపాడు: జగనన్నే మా భవిష్యత్తు– మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని అబ్బయ్యచౌదరి పెదపాడులో శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన పథకాల అమలు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పనితీరుపై ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి గల వ్యత్యాసాన్ని వివరించారు. అనంతరం 5 ప్రశ్నలు అడిగి ప్రజల అభిప్రాయాలను స్వయంగా అబ్బయ్యచౌదరి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి చిత్రపటంతో ఉన్న స్టిక్కర్‌ను వారి సమ్మతితో తలుపుకు అతికించారు. ఫోన్ల నుంచి మిస్ కాల్ చేసి తిరిగి జగనన్న వాయిస్‌ను వారికి వినిపించారు. జగనన్న పథకాలు బాగా అందిస్తున్నాడని మళ్లీ జగనే ముఖ్యమంత్రి కావాలని లబ్ధిదారులు అన్నారు. లబ్ధిదారుల నుంచి విశేష స్పందన రావడంతో అబ్బయ్యచౌదరి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదపాడు మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ అక్కినేని గోపీ చంద్రదుర్గాప్రసాద్, మండల కన్వీనర్ అప్పన ప్రసాద్, పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, జెడ్పీటీసీ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు, ఎంపీపీ బత్తుల రత్నకుమారి ఏసురాజు, నర్సాపురం పార్లమెంట్ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు, జిల్లా రైస్‌మిల్లర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు ఆళ్ల సతీష్‌చౌదరి, ఏలూరు డివిజన్ విలిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కత్తుల రవికుమార్, స్థానిక సర్పంచ్ కొత్తూరు జీవనకుమారి, ఎంపీటీసీలు కర్రె మరియమ్మ, మారుమూడి కృపామణి, కంబాల నాగరాజు, కర్రె అనీల్‌కుమార్, పూడి అప్పలస్వామి, వీరంకి బుజ్జి, కడిమి గోవిందరావు, కోట గోవర్ధన్, ఇల్లూరి విజయ్‌కుమార్, తుమ్మల బుజ్జి, బెజవాడ నర్సింహరావు, బెజవాడ శేఖర్, చోడగిరి భిక్షాలు, రాష్ట్ర నాయకులు కమ్మ శివరామకృష్ణ, చింతల ఆనంద్, రాజుపేట సర్పంచ్‌లు తొందురు క్రాంతికుమార్, మరీదు రెడ్డియ్య ముంగర రమేష్, బేతాళ శేఖర్, చిన్నాల నాగభూషణం, గోకా శంకరరావు, కొత్తూరు విమలారావు పాల్గొన్నారు.



గండిచెరువు గట్టులో గృహ సారథులతో వెళ్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి



కొవ్వలిలో కిట్లు అందజేస్తున్న ఎంపీపీ సుమలత, నిట్టా లీలానవకాంతం, కామిరెడ్డి నాని

గ్రామాల్లో సందడి

దెందులూరు: నాలుగేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలందరికీ ఎంతగానో ఉపయోగపడ్డాయని వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని అన్నారు. శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని పెరుగ్గూడెంలో సర్పంచ్ యలమర్తి రేవతి రామకృష్ణ, సొసైటీ అధ్యక్షుడు నల్లూరి వెంకట్రామయ్య (బాబి) ఆధ్వర్యంలో ఆయన ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కిట్లను అందజేశారు. జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, చల్లచింతలపూడి సర్పంచ్ బైగాని వెంకటేశ్వరమ్మ శ్రీమన్నారాయణ, ఎంపీటీసీ యలమర్తి బాపూజీ, వైఎస్సార్ సీపీ వ్యవసాయ కమిటీ జిల్లా సభ్యులు యలమర్తి సత్తిబాబు ఉన్నారు.

కొవ్వలిలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కాటి సుధాకర్, సర్పంచ్ ఇంటేటి మధులతా గంగాధర్, సొసైటీ చైర్మన్ కొమ్మిన రాము ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని కామిరెడ్డి నాని, ఎంపీపీ సుమలత, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం ప్రారంభించారు. వైస్ ఎంపీపీ గొల్ల నాగరాజు, ఎంపీటీసీ గొరిపర్తి వరలక్ష్మి రంగారావు, జిల్లా కార్యదర్శి గొల్ల వీరాస్వామి, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు. కేదవరంలో సర్పంచ్ బోదుల స్వరూప్, వార్డు మెంబర్ సత్తిపండు, సచివాలయ కన్వీనర్ బుద్దా కృష్ణార్జున, రేషన్ డీలర్ల సంఘ జిల్లా అధ్యక్షుడు తలారి రామకృష్ణ, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు. గోపన్నపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామకమిటీ అధ్యక్షుడు వీరంకి సత్యనారాయణ, సర్పంచ్ కోటీ నాగమల్లేశ్వరి కుమార్, ఎంపీటీసీలు ఏనుగు అంజలి ప్రసాద్ పాల్గొన్నారు. దెందులూరులో పార్టీ గ్రామ అధ్యక్షుడు పోకల రాంబాబు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తొత్తడివేదకుమారి, సొసైటీ చైర్మన్ కొలుసు గణపతిరావు, సచివాలయ మండల కన్వీనర్ కట్టా ఏసుబాబులు, తొత్తడి కృష్ణ, చల్లా మేరీరాజు, కొంగర రత్నకుమార్ అబ్బాస్, వన్నెకూటి సుందరం, పులిపాటి శ్యామలాదేవి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు.

మా నమ్మకం నువ్వే జగన్

పెదవేగి : మండలంలోని అన్ని గ్రామాల్లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. పెదవేగిలో ఈ కార్యక్రమానికి ఎంపీపీ తాతా రమ్యకుమార్ అధ్యక్షత వహించారు.

ఏప్రిల్ 14 నుంచి క్రికెట్ పోటీలు

ఉంగుటూరు: ఏప్రిల్ 14 నుంచి నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించనున్నారు. లక్ష్మీనారాయణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే పోటీల్లో విజేతలకు మొదటి బహుమతిగా రూ.50 వేలు, రెండో బహుమతిగా రూ.25 వేలు, మూడో బహుమతిగా రూ.15 వేలు అందిస్తామని ఫౌండేషన్ చైర్మన్ పత్సమట్ల ధర్మరాజు వెల్లడించారు. ఉత్తమ బ్యాట్స్‌మెన్‌కు, బౌలర్లకు రూ.5వేలు, మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌కి రూ.10 వేలు ఇస్తామన్నారు. ఎంట్రీ ఫీజు ఉచితమని తెలిపారు. ఈనెల 10లోగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

నేడు అంబర్‌పేటలో 'మా నమ్మకం నువ్వే జగన్'

భీమడోలు: అంబర్‌పేటలో శనివారం సాయంత్రం 3 గంటలకు జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్, గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు మండల వైసీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు శుక్రవారం రాత్రి తెలిపారు. ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు గ్రామంలో పర్యటిస్తారని తెలిపారు. గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

మానవాళి కోసమే ప్రభువు శిలువ బలియాగం

- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి
- బాపిరాజుగూడెం, విజయరాయిలో శిలువ మోసిన అబ్బయ్యచౌదరి
- భక్తి శ్రద్ధలతో పవిత్ర శుక్రవార ప్రార్థనలు

పెదవేగి : మానవ పాప పరిహారార్థమై ప్రభువైన ఏసుక్రీస్తు మరణ కొయ్యకు వేలాడ తీయబడ్డారని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు.శిలువలో బలియాగమైన కారణంగా పవిత్ర ఉపవాస గుడ్‌ఫ్రైడే ప్రార్థన బాపిరాజుగూడెం, విజయరాయి, వేగివాడలో ఆయా విచారణ గురువుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పెదవేగి మండలం బాపిరాజుగూడెంలో ఆర్‌సీఎం చర్చి విచారణ గురువు దాసరి రాజు క్రీస్తు బలియాగ విశేషాలను వివరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి క్రైస్తవ భక్తులతో కలిసి శిలువను మోసారు. అనంతరం యాపిల్ పండ్లను పంపిణీ చేశారు. పులిచర్ల నాగరాజు, బొట్ల వెంకటేశ్వరరావవు, మన్నె బాబూరావు, పూసా సుబ్బారావు, మార్గాని హరికిషోర్ తదితరులు పాల్గొన్నారు.

వేగివాడలో విచారణ గురువు ఫాదర్ పాస్వలి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున క్రైస్తవ విశ్వాసులు, దీక్షపరులు, సంఘస్తులు, కన్యస్త్రీలు గుడ్‌ఫ్రైడే శిలువ మార్గంలో పాల్గొన్నారు. ప్రత్యేక దివ్యబలిపూజ నిర్వహించారు.ఈ ప్రార్థనల్లో విచారణ కన్యస్త్రీలు, ఉపదేసులు, సంఘ పెద్దలు, విశ్వాసులు, దీక్షాపరులు పాల్గొన్నారు. విజయరాయిలో ఫాదర్ దివాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శిలువ మార్గంలో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పురవీధుల్లో మండే ఎండలో శిలువను మోసిన ఎమ్మెల్యేకి ప్రజలు నీరజనాలు పలికి, కాళ్లు కడిగారు.



విజయరాయిలో శిలువ మోస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి



భీమడోలులో శిలువ మోస్తున్న ఫాదర్ జాన్ నెల్సన్, జోబి

గ్రామాల్లో శిలువ మార్గం

దెందులూరు: దెందులూరు ఆర్‌సీఎం చర్చి ఫాదర్ జీ. అమ్మన్‌రాజా, పోతునూరు ఆర్‌సీఎం చర్చి ఫాదర్ పీ. డేవిడ్, నాగులదేవునిపాడు ఆర్‌సీఎం చర్చి ఫాదర్ గ్జేవియర్‌ల ఆధ్వర్యం శిలువ మార్గం నిర్వహించారు. దెందులూరు ఆర్‌సీఎం ఫాదర్ అమ్మన్‌రాజా ఆధ్వర్యంలో ప్రార్థనలు చేశారు.

చర్చిల్లో ఉపవాస ప్రార్థనలు

భీమడోలు: గుడ్‌ఫ్రైడే(పవిత్ర శుక్రవారం)ను క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శుక్రవారం శిలువను మోస్తూ పురవీధుల్లో ర్యాలీలు, ప్రదర్శలు చేసారు.భీమడోలు, గుండుగొలను, పూళ్ల, పెదలింగంపాడు తదితర గ్రామాల్లో గుడ్‌ఫ్రైడే పురస్కరించుకుని క్రైస్తవాలయాల్లో ఉపవాస ప్రార్థనలు చేసారు. భీమడోలు ఆర్‌సీఎం దేవాలయంలో ఫాదర్ జోబి చర్చిలోని 12 శిష్యులకు కాళ్లను కడిగారు. ఫాదర్లు జాన్ నెల్సన్, జోబి పరిశుద్ధ శిలువ మార్గాన్ని నిర్వహించారు. విచారణకర్త జాన్ నెల్సన్ దివ్యపూజా బలి కార్యక్రమాన్ని నిర్వహించారు. పెదలింగంపాడులోని ఆర్‌సీఎం చర్చి వద్ద వైసీపీ నాయకుడు చెక్కా పుల్లయ్య శిలువ మోసారు. వార్డు సభ్యురాలు చెక్కా విమల, ఫాదర్ జోషి, ఫాదర్ రాజు పాల్గొన్నారు.